మెదక్‌లోని రాందాస్ చౌరస్తాలో నల్ల జెండాలతో నిరసన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు

నర్సాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు

కవిత అరెస్టుపై
ప్రజాగ్రహం

- భగ్గుమన్న మెదక్ జిల్లా
- బీజేపీ, కాంగ్రెస్ కుట్ర
- కుట్ర రాజకీయం నశించాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
- రాజకీయ లబ్ధి కోసమే అరెస్ట్
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి

మెదక్, మార్చి 16 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ పిలుపుతో ఎమ్మెల్సీ కవిత అరెస్టును వ్యతిరేకిస్తూ చేపట్టిన ఆందోళన మెదక్ జిల్లా భగ్గుమంది. మెదక్ జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతోపాటు ప్రజలు ఆందోళనలు, నిరసనలు చేపట్టారు. జిల్లాకేంద్రం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి నల్ల జెండాలతో నిరసన చేపట్టారు. అనంతరం రాందాస్ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత అరెస్టు అప్రజాస్వామికం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీజేపీ కుట్ర రాజకీయం చేస్తున్నదన్నారు. మెదక్‌లో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్‌చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు అంజాగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజ్, కౌన్సిలర్లు జయరాజ్, వసంత్‌రాజ్, లక్ష్మీనారాయణగౌడ్, నేతలు లింగారెడ్డి, బాలరాజు, అశోక్, కృష్ణ, కిష్టయ్య, చంద్రం, శ్రీహరి, కిషన్, మెహన్, సాయిలు, లింగం, సతీష్‌రావు, రామచంద్రారెడ్డి, సాయాగౌడ్, యామిరెడ్డి, పుల్‌సింగ్, కిరణ్, జుబేర్, చాంద్‌పాషా తదితరులు ఉన్నారు.

కేసీఆర్ కుటుంబంపై బీజేపీ కక్ష..

రాజకీయ లబ్ధి కోసమే ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేశారని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి విమర్శించారు. నర్సాపూర్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబంపై బీజేపీ రాజకీయ కుట్రలు చేస్తున్నదన్నారు. కక్షపూరితంగా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారని విమర్శించారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదనే కక్షతోనే కేసీఆర్ కుటుంబంపై కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సాపూర్‌లో జరిగిన నిరసనలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్‌చైర్మన్ నయీమొద్దీన్, వైస్ ఎంపీపీ వెంకటనర్సింగరావు, నాయకులు సత్యంగౌడ్, భిక్షపతి, సంతోష్‌రెడ్డి, ఎంపీపీలు, జడ్పీటీసీలు ఉన్నారు.

చేగుంట, నార్సింగి మండలాల్లో నిరసనలు

ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసరగా చేగుంట, నార్సింగి మండలకేంద్రాల్లో నిరసన తెలిపారు. చేగుంటలో జరిగిన నిరసలో జడ్పీటీసీ శ్రీనివాస్, బీఆర్ ఎస్ మండలాధ్యక్షుడు నారాయణరెడ్డి, నేతలు పట్నం తానీషా, జింక శ్రీనివాస్, వడ్డెపల్లి నర్సింహులు, నాయిని రాజ్‌గోపాల్, యాదగిరి, సత్యనారాయణ, జర్నల్‌సింగ్, సిద్ధిరాములు, కుమార్, బోనగిరి నర్సింహులు, రవినాయక్, దుర్గి నర్సింహులు ఉన్నారు. నార్సింగిలో జరిగిన నిరసలో ఎంపీపీ సబితారవీందర్, జడ్పీటీసీ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాబు, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీపతిరావు, సత్యనారాయణ, నర్సింగరావు, షరీఫ్, జీవన్, గణేశ్, శ్రీశైలం, సుదీప్‌గౌడ్, సమరేందర్, శంకర్‌రెడ్డి, ఎడుఎడ్ల శ్రీకాంత్‌రెడ్డి, రాఖీ, యాదగిరి, ముజీప్ పాల్గొన్నారు.

చేగుంటలోని గాంధీ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకుల నిరసన

నార్సింగి మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల నిరసన

రాంపూర్‌లో కెనాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

రైతులకు అండగా బీఆర్ఎస్

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి
- రాంపూర్- గొల్లపల్లి కెనాల్ పరిశీలన

చేగుంట, మార్చి 16 : యాసంగి పంటలకు సరిపడా నీటిని కాలువల ద్వారా అందించాలని అధికారులకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సూచించారు. చేగుంట మండలంలోని రాంపూర్, గొల్లపల్లి గ్రామాల్లో పర్యటించి, కాళేశ్వరం కాలువలను శనివారం పరిశీలించారు. చెరువులకు కాలువల ద్వారా నీటిని విడుదల చేసి, పంటలను కాపాడాలని అధికారులను కోరారు. రాంపూర్ నుంచి గొల్లపల్లి వరకు మూడు కిలోమీటర్లు రైతులతో కలిసి కాలువల నిర్మాణాలను పరిశీలించారు. గొల్లపల్లిలో ఓ రైతుకు పరిహారం అందించే విధంగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

జగదాంబ దేవాలయంలో పూజలు

మక్కరాజిపేట రాయునిచెర్వుతండాలో నిర్వహిస్తున్న జగదాంబ ఆలయ ఉత్సవాలకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకుడు సోలిపేట సతీశ్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాస్, నేతలు నాయిని రాజ్‌గోపాల్, సాయికుమార్, సుదర్శన్, గొల్లపల్లి జనార్దన్‌రెడ్డి, సిద్ధిరాములు, మోహన్‌రెడి, మోహన్‌రెడ్డి, స్వామి, బండి కవితా విశ్వేశ్వర్, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కవితారెడ్యానాయక్, రాజిరెడ్డి ఉన్నారు.

ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ ఆహ్వానం

చేగుంట మండలం మక్కరాజిపేటలోని ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ నెల 14 నుంచి 19 వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసినవారిలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బాల్‌శెట్టి సుధాకర్‌గౌడ్, సభ్యులు రామచంద్రంగౌడ్, శంకర్‌గౌడ్, నర్సింహులగౌడ్, ప్రభాకర్‌గౌడ్, నాగరాజుగౌడ్, నరేశ్‌గౌడ్, వెంకటిగౌడ్ ఉన్నారు

కాంగ్రెస్ పాలనలో గ్రామాల అభివృద్ధి

కోళ్లపల్లిలో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

- 'ఖేడ్' ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట, మార్చి 16 : కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనతో అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శనివారం పెద్దశంకరంపేటతోపాటు మండలపరిధిలోని కోళ్లపల్లి, మాడ్చెట్‌పల్లి గ్రామాల్లో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నామని, మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా పని చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు రాయిని మధు, నారాగౌడ్, సురేందర్‌రెడ్డి, ఆర్ఎన్ సంతోష్‌కుమార్, దాచ సంగమేశ్వర్, పెర్‌మాల్‌గౌడ్, గంగారెడ్డి, సాయిరెడ్డి పాల్గొన్నారు.

తండ్రిని చంపిన కొడుకు

పాపన్నపేట, మార్చి 16 : ఇంట్లో గొడవపడుతున్నాడని తండ్రిని కొడుకు హత్య చేసిన ఘటన పాపన్నపేట మండలం రామతీర్థం గ్రామంలో శనివారం జరిగింది. ఎస్సై నరేశ్ కథన.. రామతీర్థం గ్రామానికి చెందిన సంగెం ప్రేమానందంకు భార్య సుగుణమ్మ, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. కొన్ని రోజులుగా ప్రేమానందం కుటుంబీకులతో గొడవ పడుతున్నాడు. దీంతో సుగుణమ్మ పిల్లలతో కలిసి రెడ్డిపల్లిలోని పుట్టింటికి వెళ్లిపోయింది. పలుమార్లు పంచాయితీ నిర్వహించగా, రామతీర్థానికి వచ్చింది. కాగా, ఇటీవల మూడు రోజుల క్రితం మళ్లీ గొడవ జరగడంతో సుగుణమ్మ పుట్టింటికి వెళ్లింది. గొడవలకు విసుగు చెందిన పెద్ద కుమారుడు తండ్రిని హత్య చేయాలని శనివారం అమ్మమ్మ ఇంటి నుంచి రామతీర్థం గ్రామానికి వచ్చాడు. ఇంట్లో తాత ప్రసాద్, తండ్రి ఇంట్లో ఉన్నారు. సందీప్ వెంటనే తాతను బయటకు పంపి, తండ్రిపై దాడి చేశాడు. వాటర్‌హీటర్‌తో కొట్టి, చున్నీతో ఉరేసి చంపాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేశ్ వివరించారు.

వ్యక్తి అదృశ్యం

టేక్మాల్, మార్చి 16 : మండలంని పాల్వంచకు వ్యక్తి అదృశ్యమైన ఘటన గురువారం జరిగింది. ఎస్సై మురళి తెలిపిన వివరాలు.. పాల్వంచకు చెందిన పాల్వంచ భూమయ్య(25) గురువారం సాయంత్రం టేక్మాల్‌కు వెళ్లి వస్తానని చెప్పి, తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. భూమయ్య అదృశ్యమైన సమయానికి తెలుపు రంగు గీతలు ఉన్న ఎరుపు రంగు చొక్కా, జీన్స్ ప్యాంట్ ధరించాడని, ఎత్తు 5 అడుగులు ఉంటాడని పోలీసులు తెలిపారు. భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మురళి తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు మార్కెటింగ్ Team Leaders, System Operators మరియు Car Drivers కావలెను. Contact No. 9911252316

WANTED
★ఇంటర్, డిగ్రీ చదివి భాషీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

- మే 13 న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ నిర్వహణ
- ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ
- నిష్పక్షపాతంగా విధులను ఎన్నికల అధికారులు నిర్వహించాలి
- ఫిర్యాదుల పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ బాలస్వామి

మెదక్, మార్చి 16 (నమస్తే తెలంగాణ) : కేంద్ర ఎన్నికల సంఘం సాధారణ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, డీజీపీ రవిగుప్తా, రాష్ట్రస్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి పార్లమెంట్ సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశానికి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ బాలస్వామి, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేశ్ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. దేశంలో 7 విడతల్లో పార్లమెంట్ సాధారణ ఎన్నికలు జరుగుతాయని, తెలంగాణలో పోలింగ్ నాలుగో విడతలో మే 13న పోలింగ్ జరుగుతుందని, జూన్ 4న కౌంటింగ్ ఉంటుందన్నారు. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలకు ఏప్రిల్ 18న ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ, ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు.

అమల్లోకి ఎన్నికల కోడ్...

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనంలో రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫొటోలు, వాల్‌రైటింగ్స్ తొలిగించాలని ఆదేశించారు. 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద, 72 గంటల్లో ప్రైవేట్ స్థలాల్లో ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు తొలగించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వశాఖల వెబ్‌సైట్‌ల్లో సీఎం, మంత్రుల ఫొటోలను తొలిగించాలని అన్నారు. పార్టీలు, ర్యాలీలు, సభలకు ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో అనుమతులు ఇవ్వాలని సూచించారు. నగదు, మద్యం అరికట్టడానికి చర్యలు చేపట్టాలని, చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించాలన్నారు. ఆధారాలు లేకుండా రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లొద్దని సూచించారు. నగదు జప్తు చేసే సమయంలో మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎన్నికల రిపోర్ట్‌లు ప్రతిరోజూ సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరించడంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ఎన్నికలపై నమ్మకం కోల్పోయే విధంగా అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు - కలెక్టర్ రాహుల్‌రాజ్

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులతో మాట్లాడారు. ఎన్నికల నియమ నిబంధనలపై రాజకీయ పార్టీలకు సమాచారం ఇవ్వాలని, సువిధా యాప్‌లో వచ్చే దరఖాస్తులను పరిశీలించాలని, నిబంధనల ప్రకారం అభ్యర్థులకు అనుమతులు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ మహేందర్, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్డీఏ శ్రీనివాసరావు, మెదక్ ఆర్డీవో రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మెదక్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎలక్షన్ సూపరింటెండెంట్ హర్దీప్‌సింగ్ ఉన్నారు.

రేణుకాఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి కృషి

మనోహరాబాద్‌లో బోర్‌వెల్ పనులకు పూజ చేస్తున్న జడ్పీ చైర్ పర్సన్ హేమలతాగౌడ్

- జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాగౌడ్

మనోహరాబాద్, మార్చి 16 : మనోహరాబాద్ మండలకేంద్రంలోని రేణుకాఎల్లమ్మ ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాశేఖర్‌గౌడ్ అన్నారు. ఎల్లమ్మ ఆలయం వద్ద సొంత నిధులతో బోర్‌వెల్ పనులను శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లతావెంకటేశ్‌గౌడ్, నాయకులు రమేశ్, నరేందర్, మహేందర్, సాయిరాం, కృష్ణాగౌడ్, సుధాకర్, నాగరాజు, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

సొంత ఖర్చుతో బోరు వేయించిన జడ్పీటీసీ



తిమ్మాపూర్‌లో బోరువేయిస్తున్న జడ్పీటీసీ మహేశ్‌గుప్తా

శివ్వంపేట, మార్చి 16 : మండలంలోని తిమ్మాపూర్‌లోని మల్లన్న ఆలయంలో జడ్పీటీసీ మహేశ్‌గుప్తా సొంత ఖర్చులతో శనివారం బోరు వేయించారు. గ్రామానికి చెందిన యాదవ సంఘం నేతల విజ్ఞప్తితో ఆలయంలో బోరు వేయించానని జడ్పీటీసీ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, మాజీ ఉపసర్పంచ్ సంధ్యావెంకటస్వామి, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాంచందర్‌గౌడ్, నేతలు పద్మా వెంకటేశ్, నవీన్, లింగంయాదవ్, లక్ష్మణ్ యాదవ్, శ్రీశైలంయాదవ్, అరుణ్‌యాదవ్, మల్లేశ్ యాదవ్, కుమార్‌యాదవ్ ఉన్నారు.

బీజేపీలో చేరిన మాజీ సర్పంచ్‌లు



ఎంపీ బీబీ పాటిల్ సమక్షంలో బీజేపీలో చేరిన మాజీ సర్పంచ్‌లు

పెద్దశంకరంపేట, మార్చి 16 : మండలపరిధిలో మాజీ సర్పంచ్‌ల బీజేపీలో చేరారు. శనివారం హైదరాబాద్‌లో ఎంపీ బీబీ పాటిల్ నివాసంలో పలువురు బీజేపీలో చేరారు. మాడ్చెట్‌పల్లి, లక్ష్మాపూర్, గొట్టిముక్కుల, ఇసుకపాయలతండా, కట్టెల వెంకటాపూర్ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లు సూర్యప్రకాశ్, అశోక్, రమేశ్, సుభాశ్, భాను తదితరులు బీజేపీ మండలాధ్యక్షుడు విఠల్ సమక్షంలో కషాయ కండువా కప్పుకున్నారు.

రామాయంపేటలో ఏబీవీపీ ఆందోళన

రామాయంపేట, మార్చి 16 : కేరళ రాష్ట్రంలో ఏబీవీపీ నాయకుడు సిద్ధార్థను ఎస్ఎఫ్ఐ నాయకులు హత్య చేసినందుకు నిరసనగా రామాయంపేటలో ఏబీవీపీ నాయకులు ఆందోళన చేపట్టారు. శనివారం రామాయంపేట బస్టాండు ప్రాంతంలో ఏబీవీపీ నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ ఎస్ఎఫ్ఐ దిష్టిబొమ్మను దహనం చేశారు. సిద్ధార్థను హత్య చేసిన నిందితులను కేరళ ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

మిల్లర్లు బియ్యం డెలివరీ పూర్తి చేయాలి

- పౌరసరఫరాల శాఖ కమిషనర్ చౌహాన్

మెదక్ అర్బన్, మార్చి 16 : అన్ని జిల్లాలోని మిల్లర్లు బియ్యం డెలివరీ వేగవంతం చేసి, త్వరగా వానకాలం బియ్యం అందజేయాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ చౌహాన్ ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి పౌరసరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఖరీఫ్ 2023-24 సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ బియ్యం ఎఫ్‌సీఐ డెలివరీ, రబీ 2022-23 సీజన్‌కి సంబంధించి టెండర్ అయిన ధాన్యం అప్పగింతపై పౌరసరఫరాల కమిషన్ అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారులు, జిల్లా మేనేజర్, పౌరసరపరాల కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో రోజువారీగా మిల్లర్ల నుంచి బియ్యం పంపిణీపై సమీక్ష చేసి, నివేదిక అందజేయాలని జిల్లా అదికారులకు ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు, స్థానిక సంస్థలు వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం జిల్లాలోని వివిధ అధికారులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 1817 కేసుల పరిష్కారం

మెదక్ అర్బన్, మార్చి 16 : రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే ఇరువర్గాలకు న్యాయం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అన్నారు. శనివారం జిల్లా న్యాయస్థానాల సముదాయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద అధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌లో 1817 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. యాక్సిడెంట్ కేసుల్లో నష్ట పరిహారం, ఇన్సురెన్స్ రికవరీ కేసుల్లో రూ. 1,42,38,409 చెల్లించారన్నారు. లోక్ అదాలత్‌లో క్రిమినల్, సివిల్ కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సివిల్ న్యాయమూర్తులు జితేందర్, రీటాలాల్‌చంద్, స్పెషల్ మొబైల్ కోర్టు మేజిస్ట్రేట్ కల్పన, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వోగా శ్రీరామ్ బాధ్యతలు

మెదక్, మార్చి 16 (నమస్తే తెలంగాణ) : జయశంకర్ భూపాలపల్లి డీఎంహెచ్‌వో శ్రీరాం మెదక్ డీఎంహెచ్‌వోగా బదిలీపై వచ్చారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో శ్రీరాం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీరాంను డీఎంహెచ్‌వో చందునాయక్, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటివరకు డీఎంహెచ్‌వోగా పనిచేసిన డాక్టర్ చందూనాయక్‌కు ఖమ్మం డిప్యూటీ డీఎంహెచ్‌వోగా పోస్టింగ్ ఇచ్చారు.

చీటీలతో మోసం చేసిన వ్యక్తి రిమాండ్

తూప్రాన్, మార్చి 16 : చీటీలు, అధిక వడ్డీల పేరుతో అమాయకపు ప్రజల నుంచి కోట్ల రూపాయలను మోసానికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సీఐ కృష్ణ తెలిపారు. కేసుకు సంబంధించిన వివరాలు...

తూప్రాన్ పట్టణానికి చెందిన బిజిలీపురం యాదగిరి మండలంలోని పలు గ్రామాలకు చెందిన వ్యక్తులకు అధిక వడ్డీ, చీటీలు, ఇంటిపై రుణాలు, అప్పు తీసుకొని వడ్డీగా ఇస్తానని ప్రజలను ప్రలోభపెట్టి డబ్బులు వసూలు చేశాడు. ఈ క్రమంలో బాధితులు డబ్బులను తిరిగి అడుగుతున్నారని, వారికి డబ్బులు ఇవ్వకుండా మోసం చేయాలనే ఉద్ధేశంతో ఈ నెల 4న ఇంట్లో నుంచి పరారయ్యాడు. బాధితుల ఫిర్యాదుతో పరారీలో ఉన్న నిందితుడు యాదగిరిని అదుపులోకి తీసుకొని విచారించారు. ఇప్పటి వరకు రూ. 2.46 కోట్లు మోసం చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై శివానందం పాల్గొన్నారు.

కుంటలో దూకి యువకుడి ఆత్మహత్య

చిన్నశంకరంపేట, మార్చి 16 : తల్లిదండ్రులు మందలించారని ఓ యువకుడు కుంటలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చిన్నశంకరంపేట మండలం దర్పల్లి గ్రామంలో శనివారం జరిగింది.ఎస్సై నారాయణ కథనం.. దర్పల్లికి చెందిన శ్యామల, నెల్లూరు దంపతులు కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరి కుమారుడు మింటు(16) చదువు మానేసి ఇంటి వద్దనే ఉంటూ జులాయిగా తిరుగుతున్నారు. కొంతకాలంగా మద్యానికి బానిసైన మింటు గ్రామస్తులతో తరచూ గొడవపడుతుండేవాడు. శుక్రవారం రాత్రి ఒక విషయంలో గొడవ జరగడంతో తల్లిదండ్రులు మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన మింటు గ్రామశివారులోని సాయమ్మకుంటలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి శ్యామల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తైబజార్ వేలంపాట

పాపన్నపేట, మార్చి 16 : పాపన్నపేట తైబజారుకు శనివారం వేలంపాట నిర్వహించారు. వేలంలో రూ. 4.23 లక్షలు వచ్చినట్లు ప్రత్యేకాధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి, కార్యదర్శి నయీం తెలిపారు. జహీర్ రూ. 4.23 లక్షలకు తైబజార్ దక్కించుకున్నాడు. వేలంపాటలో ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గురుమూర్తిగౌడ్, కో ఆప్షన్ సభ్యుడు గౌస్, మాజీ ఉప సర్పంచ్ కలీం, నేతలు కిషన్‌రెడ్డి, సంగమేశ్వర్ ఉన్నారు.

సంస్కృతికి నిలయాలు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 16 : సరస్వతి శిశుమందిరాలు దేశసంస్కృతికి నిలయాలని ఎంతోమంది నీలకంఠం పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాల 44వ వార్షికోత్సవాన్ని శనివారం భారత్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఉత్సవాల్లో సంగారెడ్డి జిల్లా విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ వెంకట్రాంరెడ్డి; స్వర్ణకార సంఘం జిల్లా అధ్య